# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...


TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 05 మే 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 283

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

2లో

## కర్రెగుట్టల్లో మావోయిస్టులు ఉన్నారా..?



2లో

# నక్సల్స్‌తో మాటల్లేవు...

## చర్చల ప్రసక్తే ఉండదు..

'నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు. మావోయిస్టులతో మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవు. వాళ్లు తుపాకీ వీడి పోలీసులకు లొంగిపోవాల్సిందే" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని విమర్శించారు.

# 'భూ భారతి'పై సందేహాలా..?

## ఇదిగో టోల్ ఫ్రీ నెంబర్..


భూ భారతి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈ-చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూపొందించారు.




2లో

## నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన

కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర రహదారులు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి పలు జాతీయ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.



2లో



## విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, వారి చదువును, జీవితాలను ప్రశ్నార్థకం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. "డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, వారి చదువును, జీవితాలను ప్రశ్నార్థకం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. "డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం. సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీసెట్, లాసెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికే సెలవులు ప్రకటించారు. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టనట్లుగా సీఎం, మంత్రులువ్యవహరిస్తుండడం సిగ్గుచేటు. విద్యార్థుల ఫీజులు కూడా చెల్లించని దారుణమైన స్థితిలో మీ ప్రభుత్వం ఉందా? ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి.. విద్యార్థుల జీవితాలు అంధకారం కాకుండా కాపాడాలి"

అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



2లో

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూత

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని (59) ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: ఈ నెల 16న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు వెళ్లనున్నారు. తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి కవిత దంపతులు హాజరుకానున్నారు. విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో? ఆమె ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు.తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరి.. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ఈ విదేశీ పర్యటనకు అనుమతినిస్తూ.. ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సీబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

## 'అది నా బాధ్యత.. మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది'



దిల్లీ: భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. దిల్లీలో జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడి.. దిల్లీ- టెల్ అవీవ్ విమానం అబుదాబీకి మళ్లింపు"మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే.. రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు.. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" అని వ్యాఖ్యానించారు.

## కృష్ణా జలాలపై పునఃసమీక్ష రాష్ట్ర ప్రభుత్వ విజయమే: ఉత్తమ్

మిర్యాలగూడ: కృష్ణా జలాల పంపిణీపై ట్రైబ్యునల్ పునఃసమీక్ష చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సాగునీటి, పౌరసరఫరాల శాఖ పనులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. "గత భారాస ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. గత పదేళ్లలో 811 టీఎంసీల కృష్ణాజలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, రాష్ట్రానికి 299 టీఎంసీల పంపిణీకి గత భారాస ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఒప్పుకొంది. ఇన్నాళ్లూ నిర్లక్ష్యానికి గురైన నీటిపారుదల శాఖను బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం 1,100 మంది ఇంజినీర్లు, 1,800 మంది లస్కర్లను నియమించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై దృష్టి సారించిన భారాస దక్షిణ తెలంగాణకు అన్యాయం చేసింది. ఆ ప్రాజెక్టుకు ఖర్చు చేసిన రూ.94 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ వంటి



ప్రాజెక్టులు పూర్తయ్యేవి. బడ్జెట్‌లో రూ.23 వేల కోట్లు కేటాయించి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి చేయనున్నాం. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకానికి రూ.1,800 కోట్లు కేటాయించాం. ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపట్టాం. గత వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాల్లో 153.5 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రాగా.. ఈ యాసంగిలో 55 లక్షల ఎకరాల్లో 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగింది. ఇది దేశంలోనే అత్యధికం. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే 80శాతానికి పైగా పక్కదారి పట్టేవి. ప్రస్తుతం 3.10 కోట్ల మందికి రూ.13 వేల కోట్లతో సన్నబియ్యం అందిస్తుండటంతో పేదలు సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీని తక్షణమే చేపడతాం" అని ఉత్తమ్ తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో రూ.1,500 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నాం. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్ల నిర్మాణం జరుగుతోంది. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురి కాగా మా ప్రభుత్వం పూర్తి చేసింది" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శులు డీఎస్ చౌహాన్, రాహుల్‌బొజ్జా, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. అంతకు ముందు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ ఆవిష్కరించారు.

కృష్ణా జలాల పంపిణీపై ట్రైబ్యునల్ పునఃసమీక్ష చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సాగునీటి, పౌరసరఫరాల శాఖ పనులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు.నల్గొండ జిల్లాలో రూ.1500 కోట్లతో రోడ్ల నిర్మాణం: కోమటిరెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా నీటి పారుదల, పౌరసరఫరాల శాఖలపై సమీక్ష

# ‘భూ భారతి’పై సందేహాలా..?

తెలంగాణ: ప్రభుత్వం భూముల వ్యవహారాల కోసం ధరణి స్థానంలో ‘భూ భారతి’ పేరుతో కొత్త పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అయితే.. ఈ పోర్టల్ మీద చాలా మందికి చాలా సందేహాలు వస్తున్నాయి. అవి ఎవరిని అడగాలో తెలియక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం.. టోల్ ఫ్రీ నెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా.. భూమి సమస్యల పరిష్కారంతో పాటు, చాలా సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను మరింత సులభతరం చేసే లక్ష్యంతో కీలకమైన మార్పులు చేపట్టింది. గతంలో ఉన్న ధరణి పోర్టల్‌ను పూర్తిగా మార్చేస్తూ.. కొత్తగా “భూ భారతి” పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువ చ్చింది. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించగా.. ఏప్రిల్ 14వ తేదీ నుంచి రాష్ట్రం లోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నూతన పోర్టల్ సేవలు అందు బాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో.. భూ భారతి పోర్టల్ వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రభుత్వం తాజాగా ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. పోర్టల్‌ను వినియోగించే సమయంలో ఎదురయ్యే సమస్యలను లేదా విచారణలను ప్రభుత్వం దృష్టికి నేరుగా తీసుకువెళ్లేందుకు వీలుగా 9140 - 29313999 నెంబర్‌ను ప్రారంభించింది. ఈ టోల్ ఫ్రీ సేవలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌లో వివిధ రకాల భూ సంబంధిత సేవలను రెండు ప్రధాన విభాగాలుగా వర్గీకరించారు. ఇందులో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈ-చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూపొందించారు. ఈ సేవలు భూ వివరాలను మరింత సులభంగా పొందేందుకు ఉపకరిస్తాయి. అంతేకాకుండా.. భవిష్యత్తులో “భూమిత్ర” అనే ఒక ప్రత్యేకమైన ఆప్షన్‌ను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

ప్రస్తుతం.. భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందుకోసం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలం, ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం మరియు నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ నాలుగు మండలాల్లో ప్రస్తుతం భూముల యొక్క క్రయవిక్రయాలు పూర్తిగా భూ భారతి పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు. ఈ పైలెట్ ప్రాజెక్ట్ ఫలితాలను సమీక్షించిన అనంతరం.. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక రెవెన్యూ సదస్సులను కూడా నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ సదస్సులకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. భూ భారతి చట్టం గురించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన పొందుతున్నారు. అంతేకాకుండా.. రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అక్కడికక్కడే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.

# నక్సల్స్‌తో మాటల్లేవు.. చర్చల ప్రసక్తే ఉండదు..



తెలంగాణ:మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ ఆపేది లేదని.. తుపాకులు పట్టిన వారితో చర్చలు జరపబోమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరడం డ్రామా అని విమర్శించారు. కులగణన చారిత్రాత్మకమని.. కాంగ్రెస్ కులగణన బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. దేశంలోని రోహింగ్యాలపై కాంగ్రెస్ స్పందించాలని డిమాండ్ చేశారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా పలు పార్టీలు ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు కొన్ని పార్టీల నేతలు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేఖలు సైతం రాశారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక కామెంట్స్ చేశారు. ఆపరేషన్ కగార్ ఆపేదే లేదని, మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహావిష్కరణ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. ‘తుపాకీ చేతపట్టి అమాయకులను చంపిన వారితో చర్చలకు తావులేదు. కాంగ్రెస్ ప్రభుత్వమే మావోయిస్టులను నిషేధించింది. గతంలో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నేతలతో పాటు ఎందరో అమాయకులను మందుపాతరలతో చంపినది మావోయిస్టులే. గిరిజనులను ఇన్ఫార్మర్ల నెపంతో చంపిన వారిని క్షమించే ప్రసక్తే లేదు” అని అన్నారు. మావోయిస్టులు తుపాకులు వదిలేసే వరకు వారితో చర్చలు జరపబోమని ఆయన తేల్చి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని, కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. పాస్‌పోర్ట్ లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నామని, రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యలను రాజకీయం చేయడం సరికాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, మావోయిస్టులతో చర్చల పేరుతో డ్రామాలు ఆడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు.

## కర్రెగుట్టల్లో మావోయిస్టులు ఉన్నారా..?

హైదరాబాద్: శత్రువు బలంగా ఉన్నప్పుడు తప్పించుకోవాలి.. ఏమరుపాటుగా ఉన్నప్పుడు దాడి చేయాలనేది గెరిల్లా యుద్ధతంత్రం. ఇప్పుడు మిషన్ సంకల్ప్ పేరుతో ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో చేపట్టిన గాలింపును పరిశీలిస్తే మావోయిస్టులు ఇదే సూత్రాన్ని పాటిస్తున్నట్లు స్పష్టమవుతోంది. 25 వేల మంది సిబ్బంది 12 రోజులుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్విరామంగా గాలిస్తున్నా ఆశించిన ఫలితం రావడం లేదు. అధికారికంగా ముగ్గురు మహిళా మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మరణించగా.. మరో 20 మంది వరకూ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మరి బలగాలు అంచనా వేసినట్లు అగ్రనేతలతో సహా దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు ఏమైపోయినట్లు అనేది ప్రశ్నార్థకంగా మారింది. దీన్ని భద్రతా బలగాల వైఫల్యం కంటే మావోయిస్టుల ఎత్తుగడగానే భావించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎన్నడూ లేనంత దాడి

వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి మధ్య భారతాన్ని మావోయిస్టుల నుంచి విముక్తి చేయడమే తమ లక్ష్యమని పదేపదే చెబుతున్న కేంద్ర ప్రభుత్వం దీనిలో భాగంగా దండకారణ్యంలో పట్టు సాధిస్తోంది. ఈ ఎదురుదాడి తట్టుకోలేక శాంతి చర్చలు జరపాలని మావోయిస్టులు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నారు. వాటిపై స్పందించని ప్రభుత్వం మావోయిస్టులను ఏరివేయడమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతోంది. దీనిలో భాగంగా మావోయిస్టు అగ్రనేతలంతా కర్రెగుట్టల్లో తలదాచుకున్నారని, వారిని నిర్మూలిస్తే ఇక దేశంలో వామపక్ష తీవ్రవాదం కనుమరుగైనట్లేనని అధికారులు భావించారు. వామపక్ష తీవ్రవాదులపై మునుపెన్నడూ లేనివిధంగా హెలికాప్టర్లు, డ్రోన్లు, ఉపగ్రహ నిఘాతోపాటు సీఆర్‌పీఎఫ్, కోబ్రా, సీ-60 కమాండోలు, డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్ కర్రెగుట్టలను చుట్టుముట్టారు. సుమారు 288 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న కర్రెగుట్టల్ని అధీనంలోకి తెచ్చుకోవడానికి ఏకంగా 25 వేల మంది సిబ్బందిని, వీరికి దన్నుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు.

ఎక్కడికి వెళ్లి ఉంటారు..

అయితే ఇప్పటి వరకు చేపట్టిన గాలింపులో మావోయిస్టుల జాడ తెలీలేదు. దీంతో అసలు ఇక్కడ అగ్రనేతలు ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా మావోయిస్టుల వ్యూహమేనని, తామంతా ఇక్కడే ఉన్నట్లు పోలీసుల దృష్టి మళ్లించి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయి ఉంటారనే వాదన తెరపైకి వస్తోంది. కర్రెగుట్టల్లో మందుపాతరలు పెట్టామని, గిరిజనులు ఎవరూ రావద్దని బహిరంగ ప్రకటన చేయడం ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరి మావోయిస్టులు కర్రెగుట్టలను వదిలి ఉంటే.. ఎక్కడికి వెళ్లారనేది ప్రశ్నగా మారింది. ఇప్పటి వరకు భద్రతా సిబ్బంది 15 గుట్టలకు గాను రెండింటిపై జాతీయ జెండాలు ఎగురవేశారు. మిగతా వాటిపైనా పట్టు సాధిస్తేనే ఇక్కడ అగ్రనేతలు ఉన్నారా.. లేదా అన్నదానిపై స్పష్టత వస్తుందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. అయితే భౌగోళికంగా అత్యంత క్లిష్టమైన ఈ గుట్టల్లో గాలింపు జరపడం అంత సులభం కాదు. పైగా వేసవి కారణంగా భద్రతా సిబ్బంది త్వరగా అలసిపోయి వడదెబ్బకు గురవుతున్నారు.

## నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన

హైదరాబాద్: కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర రహదారులు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి పలు జాతీయ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 10.15 గంటలకు కుమురం భీం జిల్లాలోని కాగజ్‌నగర్‌కు గడ్కరీ చేరుకుంటారు. రూ.3,694.42 కోట్లతో రూ.115.39 కిలోమీటర్ల మేర నిర్మించిన ఐదు జాతీయ రహదారులను అక్కడి నుంచి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3.30 వరకు హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వనాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు బీహెచ్‌ఈఎల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. 5.30 గంటలకు అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను ప్రారంభించి అక్కడి మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. రూ.173.14 కిలోమీటర్ల మేర రూ.2,628.43 కోట్లతో నిర్మించిన ఏడు జాతీయ రహదారులను ఈ సభ నుంచి కేంద్ర మంత్రులు ప్రారంభిస్తారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూత

హైదరాబాద్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని (59) ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె అంత్యక్రియలు సోమవారం రాయదుర్గంలోని మహాప్రస్థానంలో జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండేవారని, కేసులను లోతుగా పరిశీలించి తీర్పులు వెలువరించేవారని పలువురు న్యాయవాదులు గుర్తుచేసుకున్నారు. జిల్లా కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా ఎదిగి న్యాయసేవల రంగంలో ఆమె చేసిన కృషిని తెలంగాణ న్యాయమూర్తుల సంఘం కొనియాడింది.

సాహిత్యాభిలాషి..

జస్టిస్ గిరిజా ప్రియదర్శినికి పుస్తకాలు చదవడం, కథలు రాయడం ఇష్టమైన పని. అనారోగ్యంతో ఇంట్లో ఉన్నప్పుడు కూడా అనేక కథలు రాశారు. మహిళల్లో స్ఫూర్తిని నింపేలా కథలుండేవని, శాస్త్రీయ నృత్యం, సంగీతంలోనూ ఆమెకు ప్రవేశం ఉందని సన్నిహితులు, బంధువులు తెలిపారు.

ఏపీలోని విశాఖపట్నానికి చెందిన జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని తండ్రి అప్పారావు వాణిజ్యపన్నులశాఖ అధికారిగా పనిచేశారు. తల్లి నాగరత్నం గృహిణి. ఇంటర్ పూర్తికాగానే డాక్టర్ కె.విజయ్‌కుమార్‌తో ఆమెకు వివాహం జరిగింది. భర్త విజయ్‌కుమార్ ఐఐటీలో ఎంటెక్ పూర్తిచేసి వ్యాపార రంగంలో ఉన్నారు. వీరికి నిఖిల్, అఖిల్ కుమారులు. వివాహమైన తర్వాత ఆమె తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్‌సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలు పొందారు. 1995లో విశాఖపట్నంలోని ఎన్.బి.ఎం. లా కాలేజీ నుంచి మూడేళ్ల న్యాయశాస్త్ర పట్టా అందుకున్నారు. 1997లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి లేబర్ అండ్ ఇండస్ట్రియల్ లాలో ఎల్.ఎల్.ఎం. పూర్తిచేశారు. ఆమె రాజ్యాంగచట్టంలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు.

1995 సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. న్యాయవాదిగా చేరిన తర్వాత, పి.ఉమాబాల కార్యాలయంలో దాదాపు ఏడేళ్లు పనిచేశారు. విశాఖపట్నంలో పదేళ్లకుపైగా క్రియాశీల న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. సివిల్, క్రిమినల్, కార్మికచట్టం, వైవాహిక సంబంధిత కేసులను ఆమె వాదించారు.

2008లో ఆమె అదనపు జిల్లాజడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో పనిచేశారు.


2016 ఆగస్టు నుంచి 2018 డిసెంబరు వరకు ఒంగోలు ప్రిన్సిపల్ జడ్జిగా, 2019 జనవరి నుంచి 2020 అక్టోబరు వరకు ఆదిలాబాద్ ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా, తర్వాత 2022 మార్చి వరకు కరీంనగర్ ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా బాధ్యతలు నిర్వహించారు.

2022 మార్చి 24న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆమె ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా పనిచేసిన సమయంలో ప్రకాశం, ఆదిలాబాద్ న్యాయసేవల సంస్థలు వరుసగా మూడుసార్లు (2016-19) జాతీయ న్యాయసేవల సంస్థ నుంచి ఉత్తమ జిల్లా న్యాయసేవల సంస్థలుగా గుర్తింపు పొందాయి.

హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఆమె రాష్ట్ర లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా పనిచేశారు.

## సృజనాత్మకత, డిజిటల్ రంగాల్లో ప్రపంచ గమ్యస్థానంగా ఏపీ

దేశంలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని అమరావతిలో ఏర్పాటుచేయడం ద్వారా సృజనాత్మకత, డిజిటల్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ గమ్యస్థానంగా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.



అమరావతి: దేశంలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని అమరావతిలో ఏర్పాటుచేయడం ద్వారా సృజనాత్మకత, డిజిటల్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ గమ్యస్థానంగా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వేవ్స్ సదస్సు-2025లో క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై ఎక్స్ వేదికగా ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. దీన్ని చరిత్రాత్మక ఒప్పందంగా అభివర్ణించారు. ‘రాష్ట్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ ఏర్పాటుతో 25 వేల మందికి ఉద్యోగాలు, పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులు వస్తాయి. స్థానిక ప్రతిభను ప్రోత్సహించి ‘ఏపీలో సృష్టించు.. ప్రపంచం కోసం సృష్టించు’ అనే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళుతుంది. సినిమా, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా మారుతుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచస్థాయి భాగస్వామ్యం, యువతకు శిక్షణనిచ్చే క్రియేటివ్‌ల్యాండ్ అకాడమీతో ఏపీ ప్రపంచ గమ్యస్థానంగా మారుతుంది’ అని చంద్రబాబు పేర్కొన్నారు.

# భారీగా వడ్డీ రేట్లు పెంచిన బ్యాంక్..

చాలా బ్యాంకులు ఇటీవలి కాలంలో డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతున్న సంగతి తెలిసిందే. రిజర్వ్ బ్యాంక్ రెపో రేట్లను స్థిరంగా ఉంచుతున్నప్పటికీ ఇప్పటికే గరిష్ట స్థాయిల వద్ద ఉండగా.. బ్యాంకులు %ఖీణ% చేసే వారికి ఊరట కల్పిస్తున్నాయి. ఇప్పుడు ఒక ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కూడా ఎఫ్‌డీ వడ్డీ రేట్లు పెంచింది. దీంతో ఏయే టెన్యూర్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరించింది. కొన్ని ఎంపిక చేసిన టెన్యూర్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచడం విశేషం. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై ఈ నిర్ణయం వర్తిస్తుంది. 2024, మార్చి 1 నుంచే కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో స్పష్టం చేసింది. బ్యాంక్ ప్రెస్ రిలీజ్ ప్రకారం.. 25 నెలల కాల పరిమితి ఉన్న బ్యాంక్ డిపాజిట్‌పై అత్యధికంగా 41 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచింది. వడ్డీ రేట్లను సవరించిన తర్వాత ఏయే టెన్యూర్డ్ ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం. 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై ఈ బ్యాంక్ రెగ్యులర్ సిటిజెన్లకు ప్రస్తుతం 4 శాతం నుంచి 9.01 శాతం వడ్డీ ఆఫర్ చేస్తుండగా.. ఇదే సీనియర్ సిటిజెన్లకు అయితే 4.50 శాతం నుంచి 9.25 శాతం వడ్డీ అందిస్తోంది. సాధారణ ప్రజల కంటే సీనియర్ సిటిజెన్లకు అన్ని డిపాజిట్లపై దాదాపు 50 బేసిస్ పాయింట్ల మేర ఎక్కువగా వడ్డీ వస్తుంది.

గచ్చిబౌలి హైదరాబాద్‌లో ఫ్లాట్ ధర మీరు అనుకున్నదానికంటే చౌకగా ఉండవచ్చు!

7 నుంచి 14 రోజుల వ్యవధి ఎఫ్డీలపై రెగ్యులర్ సిటిజెన్లకు 4 శాతం, సీనియర్ సిటిజెన్లకు 4.50 శాతం వడ్డీ అందుతోంది. 15-45 రోజుల డిపాజిట్లపై 4.25 శాతం, 46-90 రోజుల పై 4.50 శాతం, 91 రోజుల నుంచి 6 నెలల ఎఫ్‌డీపై 5 శాతం వడ్డీ వస్తుంది. ఏడాది టెన్యూర్ డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు 6.85 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.35 శాతం వడ్డీ అందుతోంది. 15 నెలల నుంచి రెండేళ్ల టెన్యూర్ రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం, సీనియర్ సిటిజెన్లకు 9 శాతం వడ్డీ అందుతోం ది. రెండేళ్ల 3 రోజుల నుంచి 25 నెలల లోపు వ్యవధి డిపాజిట్లపై వరుసగా 8.60 శాతం, 9.10 శాతం వడ్డీ వస్తోంది. రెండేళ్ల 2 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై వరుసగా 8.65 శాతం, 9.10 శాతం చొప్పున వడ్డీ వస్తోంది. ఇక అత్య ధికంగా 25 నెలల వ్యవధి డిపాజిట్లపై 9.01 శాతం, 9.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

రూ. లక్షకు ఎంతొస్తుంది?

25 నెలల డిపాజిట్‌పై అత్యధిక వడ్డీ వస్తుంది కాబట్టి ఇక్కడ రెగ్యులర్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ ప్రకారం.. ఇప్పుడు రూ. లక్ష జమ చేస్తే మెచ్యూరిటీకి రూ. 18,691 వడ్డీ అందుతుంది. మొత్తం చేతికి రూ. 1,18,691 వస్తుంది. అదే సీనియర్ సిటిజెన్లు ఇక్కడ రూ. లక్ష పెట్టుబడిపై రూ. 1,19,189 పొందుతారు.

వేగుచుక్క

## జీఎస్టీ వసూళ్లలో ఆల్‌టైమ్ రికార్డ్




దిల్లీ: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో సరికొత్త రికార్డు నమోదైంది. ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్లు జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం గురువారం వెల్లడించింది. గతేడాది ఏప్రిల్ నెలలో ఈ మొత్తంగా రూ.2.10 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా.. తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2017 జులై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లు నమోదైన నెలగా 2025 ఏప్రిల్ నిలిచింది.

గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జీఎస్టీ వసూళ్లు 12.6 శాతం మేర పెరగడం విశేషం. అంతకుముందు నెలలో (మార్చి) జీఎస్టీ వసూళ్లు 1.96 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.9 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 10.7 శాతం మేర పెరిగింది. దిగుమతైన వస్తువులపై వేసే జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయం 20.8 శాతం మేర పెరిగి రూ.46,913 కోట్లకు పెరిగింది. రూ.27,341 కోట్ల రిఫండ్లు జారీ అనంతరం నికర జీఎస్టీ వసూళ్లు 9.1 శాతం వృద్ధితో రూ.2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

## జూన్ 16 నుంచి యూపీఐ లావాదేవీలు ఇక మరింత వేగంగా!




మనం ఎవరికైనా యూపీఐ పేమెంట్ చేశామనుకుందాం. ఆ లావాదేవీ విజయవంతంగా పూర్తవ్వడానికి కొంత సమయం పడుతుంది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేశాక 'సక్సెస్' అని సందేశం వస్తేనే దాన్ని వ్యాపారికి/ దుకాణదారుడికి చూపించాకే వెళుతుంటాం. కొన్నిసార్లు ఎక్కువ సమయమే వేచి చూడాల్సి వస్తుంటుంది. ఇకపై ఆ సమయం దాదాపు 50 శాతం మేర తగ్గనుంది. జూన్ 16 నుంచి సవరించిన సమయం అమల్లోకి రానుంది. ఈ మేరకు వివిధ రకాల యూపీఐ లావాదేవీల గడువును సవరిస్తూ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ తాజాగా ఓ సర్క్యులర్ జారీ చేసింది.

ఒక లావాదేవీ పూర్తి కావడానికి పట్టే పూర్తి సమయాన్ని రెస్పాన్స్ టైమ్‌గా వ్యవహరిస్తారు. అంటే మనం ఏదైనా లావాదేవీ నిర్వహిస్తే దాని తుది సందేశం వచ్చేంత వరకు దాన్ని లావాదేవీ సమయంగానే వ్యవహరించాలి. ఎన్‌పీసీఐ తాజా ఆదేశాల ప్రకారం క్రెడిట్/ డెబిట్‌కు సంబంధించిన లావాదేవీల సమయం కేవలం 15 సెకన్లలోనే పూర్తి కానుంది. ప్రస్తుతం ఇది 30 సెకన్లుగా ఉంది. ఇదొక్కటే కాదు.. ట్రాన్జాక్షన్ స్టేటస్, ట్రాన్జాక్షన్ రివర్సల్, అడ్రస్ వ్యాలిడేషన్ సమయం కూడా 30 సెకన్ల నుంచి 10 సెకన్లకు తగ్గనుంది. యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను మెరుగుపరిచేందుకే ఈ మార్పులు చేపట్టినట్లు ఎన్‌పీసీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది. జూన్ 16 నుంచి రెస్పాన్స్ సమయం తగ్గేందుకు చర్యలు తీసుకోవాలని పేటీఎం, ఫోన్ పే వంటి పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, బ్యాంకులకు ఎన్‌పీసీఐ సూచించింది.

## టెస్లాకు కొత్త సీఈవో..! స్పందించిన ఎలాన్ మస్క్



ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌ను టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ తన కథనంలో పేర్కొంది.

ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటుచేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీయాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడిదారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈనేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## రిటర్నులకు వేళాయె

ఆదాయపు పన్ను రిటర్నులకు సంబంధించి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) కీలక ప్రకటన చేసింది. ఐటీఆర్-1 (సహజ్), ఐటీఆర్-4లను నోటిఫై చేసింది. దీంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి (అసెస్‌మెంట్ ఇయర్ 2025-26)గాను ఆదాయపు పన్ను రిటర్నులకు వీటిని ఉపయోగించేందుకు వీలవుతుంది. ఎక్స్ఛేంజీల్లో నమోదైన ఈక్విటీ షేర్లు, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్లను విక్రయించడం ద్వారా రూ.1.25 లక్షల వరకూ దీర్ఘకాలిక మూలధన లాభాలు ఉన్న పన్ను చెల్లింపుదారులూ ఐటీఆర్-1, ఐటీఆర్-4లను ఉపయోగించవచ్చు.

ఐటీఆర్-1: దేశంలో నివసించే వ్యక్తి ఆదాయం రూ.50లక్షలున్న వారు, వేతనం, ఒక ఇంటి ద్వారా ఆదాయం, సెక్షన్ 11ఏ ప్రకారం రూ.1.25 లక్షల లోపు దీర్ఘకాలిక మూలధన లాభాలు, రూ.5,000 వరకూ వ్యవసాయ ఆదాయం ఉన్న వారికి వర్తిస్తుంది.

ఐటీఆర్-4: మొత్తం ఆదాయం రూ.50 లక్షల వరకూ ఉన్నవారు, వృత్తి, ఆదాయం ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తున్న వారు, దీర్ఘకాలిక మూలధన లాభాలు రూ.1.25 లక్షల లోపు ఉన్నప్పుడు, సెక్షన్ 44ఏడీ, సెక్షన్ 44ఏడీఏ, సెక్షన్ 44ఏఈ కింద ఆదాయాలను గణించే వారు ఈ ఫారాన్ని వినియోగించాల్సి ఉంటుంది.

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడానికి చివరి తేదీ జులై 31. వేతనాలు పొందే వారికి జూన్ 15 తర్వాతే ఫారం-16 అందే అవకాశం ఉంటుంది. వీరు అప్పుడే రిటర్నులు దాఖలు చేయడానికి వీలవుతుంది.

# భారీగా దిగొచ్చిన పసిడి ధర..
## రూ.2వేల పైన తగ్గిన బంగారం

హైదరాబాద్: అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. గురువారం ఒక్క రోజే 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. నేడు 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730 (10 గ్రాములకు) పలుకుతోంది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది.

అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కన్పించడం, డాలర్ విలువ బలపడుతుండటంతో పుత్తడికి గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో వరుసగా రెండో రోజు పుత్తడి ధర దిగొచ్చినట్లు పేర్కొంటున్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా.. అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ



మార్కెట్లో బుధవారం బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లుగా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

# రూ.8,50,000 కోట్లకు దేశీయ మీడియా, వినోద పరిశ్రమ

## వచ్చే దశాబ్దకాలంలో చేరుతుంది: ముకేశ్ అంబానీ



ముంబయి: రాబోయే దశాబ్దకాలంలో భారత మీడియా, వినోద పరిశ్రమ పరిమాణం మూడింతలకు పైగా పెరిగి 100 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.8,50,000 కోట్లు) చేరగలదని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఛైర్మన్ ముకేశ్ అంబానీ తెలిపారు. లక్షల సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా.. ఈ పరిశ్రమ వృద్ధి ప్రభావం ఇతర రంగాలకూ వ్యాపిస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్‌లో దిగ్గజ మీడియా సంస్థల్లో ఒకటైన నెట్‌వర్క్ 18తో పాటు పలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, వినోద ఛానళ్లు, కంటెంట్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్‌లను ఆర్ఐఎల్ గ్రూపు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచ వినోద రంగానికి ముఖ్య కేంద్రంగా అవతరించేందుకు భారత్‌కు ఎంతో సమయం పట్టదని గురువారమిక్కడ జరిగిన 'వేవ్స్ 2025' సదస్సులో అంబానీ పేర్కొన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించాక.. దేశ మీడియా, వినోద రంగం ప్రపంచంలోనే అగ్రగామిగా అవతరించగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంకా ఏమన్నారంటే...

ప్రస్తుతం భారత మీడియా, వినోద పరిశ్రమ విలువ 28 బిలియన్ డాలర్లుగా (దాదాపు రూ.2,40,000 కోట్లు) ఉంది. వచ్చే దశాబ్దకాలంలో 100 బిలియన్ డాలర్లకు పైగా పెరిగే సామర్థ్యం ఈ పరిశ్రమకు ఉంది. మరింత మంది వ్యాపారాల్లోకి అడుగుపెట్టేందుకు, లక్షల ఉద్యోగాల సృష్టికి ఈ వృద్ధి దారి చూపుతుంది.

డిజిటల్ రంగంలో భారత్ అగ్రగామిగా అవతరించింది. కథా సృష్టి సామర్థ్యం, డిజిటల్ సాంకేతికతల కలయిక భారత్‌కు మాత్రమే సొంతం. కృత్రిమ మేధ, డిజిటల్ సాంకేతికతలు మన కథలను మునుపెన్నడూ లేనంతగా మరింత ఆసక్తిగా మార్చగలవు. వివిధ భాషలు, దేశాలు, సంస్కృతులకు చెందిన ప్రేక్షకుల చెంతకు వేగంగా కూడా తీసుకెళ్లగలవు. ఈ కొత్త సాంకేతికతలను ఆయుధంగా మల్చుకొని మన దేశంలోని అత్యుత్తమ నైపుణ్యమున్న యువ సృజనకారులు బ్లాక్‌బస్టర్స్‌తో ప్రపంచ వినోద పరిశ్రమను ఏలుతారు.




## కాగ్నిజెంట్ గుడ్‌న్యూస్.. 20 వేల మంది ఫ్రెషర్ల నియామకం

అమెరికాకు చెందిన ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ గుడ్‌న్యూస్ చెప్పింది. భారత్‌లో అత్యధికంగా ఉద్యోగులను కలిగిన ఆ సంస్థ.. ఈ ఏడాది 20 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. గడిచిన త్రైమాసికంలో పెద్దగా నియామకాలు చేపట్టిన ఆ సంస్థలో ప్రస్తుతం 3,36,300 ఉద్యోగులు పనిచేస్తున్నారు. వృద్ధిని, ఆవిష్కరణలపై కంపెనీ దృష్టి సారించిన నేపథ్యంలో ఫ్రెషర్లను నియమించుకోవాలని చూస్తోంది. తమ వ్యూహంలో భాగంగా ఈ ఏడాది 20 వేలమంది ఫ్రెషర్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ ఎస్ తెలిపారు.

కంపెనీ టాలెంట్ పిరమిడ్‌ను మరింత బలోపేతరం చేసే ఉద్దేశంతో ఫ్రెష్ గ్రాడ్యుయేట్లను తీసుకోవాలనుకుంటున్నట్లు రవి కుమార్ చెప్పారు. ముఖ్యంగా గడిచిన రెండేళ్లలో మేనేజ్డ్ సర్వీసులకు సంబంధించిన ప్రాజెక్టులు పెరిగిన వేళ నియామకాల్లో జోరు పెంచాలని కంపెనీ భావిస్తోందన్నారు. కొత్తగా ఫ్రెషర్లను నియమించుకోవడం, ఏఐ ద్వారా ఉత్పాదకత పెంచుకోవడం, మానవ మూలధన వ్యయాలను సమర్థంగా వినియోగించుకోవడం వంటి మూడు అంశాలపై కంపెనీ దృష్టి సారించినట్లు రవి కుమార్ పేర్కొన్నారు. కాగ్నిజెంట్‌లో సుమారు 14 వేల మంది మాజీ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరగా.. మరో 10 వేల మంది త్వరలో చేరనున్నట్లు తెలిపింది.

# మరో 18 నెలల్లో.. ఇక మా కోడింగ్ పనంతా కృత్రిమ మేధదే..!

## జుకర్‌బర్గ్ ఆసక్తికర వ్యాఖ్యలు

కృత్రిమ మేధ టెక్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తోంది. దీని వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. సర్వం ఏఐమయమౌవుతుందన్న వాదనల నేపథ్యంలో ఈ సాంకేతికతపై మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరో 18 నెలల్లో తమ కంపెనీకి చెందిన కోడింగ్ కృత్రిమ మేధనే చేస్తుందన్నారు.

తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జుకర్‌బర్గ్ మెటాలో కృత్రిమ మేధ పాత్ర గురించి మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పటికే ఓ బృందంలో సభ్యుడిగా విధులు నిర్వహిస్తోందన్నారు. త్వరలోనే టాప్ కోడర్ల కంటే ఏఐ మెరుగ్గా పనిచేస్తుందంటూ వ్యాఖ్యానించారు. మీరు ఏదైనా లక్ష్యాన్ని ఇస్తే.. ఏఐ ఆ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. బగ్‌లను కనుగొంటూ, అధిక- నాణ్యత కోడ్‌ను స్వతంత్రంగా రాయగలదని జుకర్‌బర్గ్ భావించారు. రానున్న 12-



18 నెలల్లో తమ కంపెనీకి చెందిన లామా ప్రాజెక్ట్‌కు సంబంధించి చాలావరకు కోడింగ్‌ను ఏఐయే పూర్తిచేస్తుందని జుకర్‌బర్గ్ అభిప్రాయపడ్డారు.

## కమర్షియల్ సిలిండర్ ధర తగ్గింపు.. ఏటీఎఫ్‌లోనూ కోత



హెూటళ్లు, రెస్టరంట్లలో వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. ఒక్కో సిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ఈ సవరణ చేపట్టాయి. ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పూ లేదు. మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని దిల్లీలో కిలో లీటరుకు 4.4 శాతం మేర తగ్గించాయి. అంటే రూ.3,954 మేర తగ్గింది. దీంతో కిలోలీటర్ 85,486.80కు దిగొచ్చింది. ఏప్రిల్ 1న కూడా ఏటీఎఫ్ ధరల్ని 6.15 శాతం (రూ.5,870) మేర చమురు కంపెనీలు తగ్గించాయి. ఏటీఎఫ్ ధరలు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. తగ్గిన ధరలతో ఆ మేర విమానయాన సంస్థలకు ప్రయోజనం చేకూరనుంది.




జపాన్‌కు చెందిన ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ కవాసకి భారత మార్కెట్‌లోకి వెర్సిస్ 650 2025 మోడల్‌ను విడుదల చేసింది. ఈ అడ్వెంచర్ టూరింగ్ మోటార్‌సైకిల్ ధరను రూ.7.93 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఓబీడీ-2బి ఉద్గార ప్రమాణాలతో దీన్ని తీసుకొచ్చారు. 2024 మోడల్‌తో పోలిస్తే దీని ధర రూ.16వేలు అధికం. ప్రస్తుతం పాత మోడల్‌ను రూ.30 వేల వరకు డిస్కౌంట్‌కు విక్రయిస్తున్నారు.

**ఇక బైక్ వివరాల్లోకి వెళితే..** కవాసకి వెర్సిస్ కొత్త రంగులు మినహా డిజైన్ పరంగా పెద్దగా మార్పులు చేయలేదు. ఈ మోటార్ సైకిల్ 649 సీసీ లిక్విడ్ కూల్డ్ ప్యారల్ ట్విన్ ఇంజిన్‌తో వస్తోంది. ఇది 8500 ఆర్‌పీఎం వద్ద 66 హెచ్‌పీ పవర్‌ను, 7000 ఆర్‌పీఎం వద్ద 61 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ గేర్ బాక్స్ ఉంది. ఈ మోటార్ సైకిల్ బరువు 218 కేజీలు. ముందువైపు 300 ఎంఎం డిస్క్, వెనకవైపు 250 ఎంఎం డిస్క్ బ్రేక్ ఉన్నాయి. దీని ఫ్యూయల్ ట్యాంక్ కెపాసిటీ 21 లీటర్లు. మార్కెట్‌లో ప్రస్తుతం ట్రయంఫ్ టైగర్ స్పోర్ట్ 660కి గట్టి పోటీనిస్తుంది. అయితే, ట్రయంఫ్ టైగర్ స్పోర్ట్ ధర రూ.9.45 లక్షలుగా ఉంది.

వేగుచుక్క



# ఓపెన్ అయిపోయిన ఐశ్వర్యరాయ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ బచ్చన్, భారత క్రికెటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసలు కురిపించింది. కోహ్లీ ఆటలో కనిపించే పట్టుదల, ఆగ్రహం, ఫోకస్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఆమె వ్యాఖ్యానించింది. ఈ క్లిప్పింగ్‌ని సోషల్మీడియాలో వైరల్ చేస్తోన్న కోహ్లీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అయిపోతున్నారు. ప్రపంచ సుందరి అయిన ఐశ్వర్యరాయ్‌తో కూడా తమ అభిమాన క్రికెటర్ ప్రశంసలు అందుకున్నాడంటూ కాలర్ ఎగరేస్తున్నారు. ఐశ్వర్యరాయ్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మ్మారాయి.

ఫార్మాట్ ఏదైనా రికార్డులు క్రియేట్ చేయడమే రన్ మెషీన్ కోహ్లీ పని. ఆటతీరుతో కాదు తన ఎక్స్‌ప్రెషన్స్‌తో కూడా చాలామంది అభిమానులను సొంతం చేసుకున్నాడీ లెజెండ్. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సహచర బ్యాట్స్‌మెన్‌ని ప్రోత్సహిస్తూ పరుగులు రాబట్టే కోహ్లీ... ఫీలింగ్ సమయంలో మైదానంలో చిరుతలా కదులుతూ ఉంటారు. వికెట్ పడగానే అతడు చేసుకునే సెలబ్రేషన్స్ భలే ఆకట్టుకుంటుంటాయి. కఠిన సమయాల్లో కనబరిచే ఆవేశం ఎంతోమందికి ఇష్టం. అందుకే సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు అందరూ కోహ్లీకి అభిమానులే. తాజాగా ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ కూడా కోహ్లీపై తనకున్న అభిమానాన్ని చాటుకుంది. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐశ్వర్యరాయ్... కోహ్లీ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. 'విరాట్ కోహ్లీ అగ్రెసివ్ ఆటశైలి నాకు చాలా ఇష్టం. తనకు క్రికెట్ పట్ల ఉన్న అభిరుచి, పట్టుదల, ఆటపై చూపించే ఫోకస్ నిజంగా ప్రశంసనీయం' అని కొనియాడింది ఐశ్వర్య. ఇందుకు సంబంధించి క్లిప్పింగ్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా కోహ్లీ ఫ్యాన్స్ ఆ వీడియో తెగ వైరల్ చేస్తున్నారు. క్రికెట్ కింగ్ అయిన కోహ్లీని ఎవరైనా ఇష్టపడాల్సిందేనని కొందరు కామెంట్ చేస్తుండగా.. ఐశ్వర్యరాయ్ ఎలాంటి దాపరికాలు లేకుండా కోహ్లీ గురించి తన మనసులోని మాట బయటపెట్టడం అభినందనీయమని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

2017లో ముంబయిలో జరిగిన కోహ్లీ, అనుష్క వివాహ రిసెప్షన్ వేడుకలో ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్‌తో కలిసి హాజరైంది. ఈ సందర్భంగా ఆమె మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన లెహంగా ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2020లో కోవిడ్ సహాయ నిధుల కోసం నిర్వహించిన 'ఐ ఫర్ ఇండియా' వర్చువల్ కాన్సర్ట్‌లో విరాట్ కోహ్లీ, ఐశ్వర్యరాయ్ పాల్గొన్నారు.

# కిచ్చా సుదీప్‌తో సీక్రెట్ రిలేషన్ షిప్..



నేచురల్ స్టార్ నాని ఇప్పుడు 'హిట్ 3' సక్సెస్ జోష్ లో ఉన్నారు. మేడే సందర్భంగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబడుతోంది. రెండు రోజుల్లోనే రూ. 60 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించినట్లుగా మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేసారు. ఈ సంగతి అటుంచితే నానికి కన్నడ హీరో కిచ్చా సుదీప్ కి మంచి సాన్నిహిత్యం ఉందనే విషయం తెలిసిందే. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తమ రిలేషన్ పై నాని షాకింగ్ కామెంట్స్ చేసారు.

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఈగ' సినిమాలో కిచ్చా సుదీప్, నాని కలిసి నటించారు. 2012లో వచ్చిన ఈ చిత్రం ఎంత పెద్ద హిట్టయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పటి నుంచీ సుదీప్ – నానిల మధ్య ఫ్రెండ్ షిప్ ఏర్పడింది. ఇద్దరూ తరచుగా కలుసుకుంటూ ఉంటారు. నాని బెంగుళూరు వెళ్తే సుదీప్ ని కలుస్తాడు.. సుదీప్ హైదరాబాద్ లో ఉంటే నానిని మీట్ అవుతాడు. 'హిట్ 3' ప్రమోషన్స్ లో భాగంగా నాని ఇటీవల బెంగుళూరు వెళ్లారు. ఈ సందర్భంగా ఓ కన్నడ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు.

"కిచ్చా సుదీప్, నాని మధ్య సీక్రెట్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ ఉందనే ఓ రూమర్ ఉంది. దీనిపై ఏమంటారు?" అని యాంకర్ ప్రశ్నించాడు. నాని స్పందిస్తూ "దురదృష్టవశాత్తు ఇది నిజమే" అని అన్నారు. ఇద్దరి మధ్య లవ్ ఉందా? ఎఫైర్ ఉందా? అని అడిగితే.. అవును ఉందని జవాబిచ్చారు. సుదీప్ భార్య ప్రియాతో సహా మిగతా అందరికీ ఈ విషయం తెలుసని, తమది ఓపెన్ రిలేషన్ షిప్ అని నాని చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గతంలో సుదీప్ ని కూడా ఇదే విషయం మీద ప్రశ్నించారు. "తెలుగు సినిమా యాక్టర్ నాని తరచుగా సుదీప్ ని కలవడానికి బెంగుళూరు వస్తున్నాడు. ఇద్దరి మధ్య లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ నడుస్తోందని అంటున్నారు. నిజమేనా?" అని యాంకర్ ప్రశ్నించగా.. "నేను హైదరాబాద్ వెళ్ళినప్పుడు అతన్ని కలుస్తాను. అతను ఇక్కడికి వచ్చినప్పుడు నన్ను కలుస్తాడు" అని సుదీప్ సమాధానమిచ్చారు. రీసెంట్ గా నాని చెప్పిన వీడియో క్లిప్పింగ్ కి సుదీప్ ఇంటర్వ్యూని జోడించి వైరల్ చేస్తున్నారు.

# 'పెద్ది'లో ఐటెమ్ సాంగ్?..




రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'లో ప్రముఖ నటి శ్రీలీల ఐటెం సాంగ్‌లో నటించనుందని టాలీవుడ్ వర్గాల్లో గాసిప్ చక్కర్లు కొడుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఐటెం సాంగ్ కోసం శ్రీలీలను సంప్రదించారని, అయితే ఆమె ఇంకా అంగీకారం తెలపలేదని సమాచారం. ప్రస్తుతం ఈ వార్తపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఇది నిజమా లేదా అన్న అనుమానాలు నెలకొన్నాయి.

పాత సినిమాలల్లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ప్రత్యేకంగా నటీమణులు ఉండేవారు. జ్యోతిలక్ష్మి, జయమాలిని, అనురాధ, సిల్క్‌స్మిత, ఆల్ఫాన్సా.. ఇలా ఎంతోమంది ఐటెం గర్ల్స్ తెలుగు సినీ ప్రేక్షకుల్ని తమ అందచందాలు, డ్యాన్సులతో అలరించారు. ఆ తర్వాత బాలీవుడ్ తారలు, ఫారిన్ అమ్మాయిలతోనూ కొన్ని సాంగ్స్ చేయించారు. అయితే కాలం మారడంతో ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్లు కూడా ఐటెం సాంగ్స్‌కి సై అంటున్నారు. ప్రేక్షకుల టేస్ట్‌కి అనుగుణంగా దర్శక నిర్మాతలు కూడా వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'పుష్ప' మూవీలో ఊ అంటావా మావ.. ఊ ఊ అంటావా మావా.. అంటూ సమంత అల్లు అర్జున్‌తో చిందులేస్తే జనాలు ఎగబడి చూశారు. అప్పటివరకు హోమ్లీ పాత్రలు, గ్లామర్ రోల్స్ చేసే సమంత ఐటెం సాంగ్ చేస్తుందంటే జనాలు నోరెళ్లబెట్టారు. తీరా సాంగ్‌లో దుమ్ములేపి ఆ చిత్ర విజయంలో కీరోల్ ప్లే చేసింది. ఇక 'పుష్ప 2'లో కిస్సిక్ అంటూ శ్రీలీల కూడా సందడి చేసింది. అయితే సమంత చూపించిన గ్రేస్ అండ్ హాట్‌నెస్‌లో సగం కూడా శ్రీలీల మ్యాచ్ చేయలేకపోయిందని చాలామంది పెదవి విరిచారు. హీరోయిన్లతో ఐటెం సాంగ్స్ చేసే ట్రెండ్‌కి మంచి రెస్పాన్స్ వస్తుండటంతో మేకర్స్ దానిపై ఫోకస్ పెట్టారు. రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'పెద్ది'లోనూ మంచి ఐటెం సాంగ్ ఉందట. దీనికోసం మేకర్స్ శ్రీలీలని తీసుకున్నట్లు తెలుస్తోంది. 'పుష్ప 2'లో నిరాశ పరిచినా ఈ మూవీలో తన గ్రేస్, హాట్‌నెస్‌తో రెచ్చిపోవాలని శ్రీలీల ఫిక్స్ అయిందట. అటు రామ్‌చరణ్ మంచి డ్యాన్సర్ కావడంతో ఆ విషయంలో తనకి పోటీ ఇచ్చేందుకు తెగ కష్టపడుతోందట. ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన ఫుల్ ఎనర్జిటిక్ మాస్ పాట ప్రేక్షకులకి పూనకాలు తెప్పించేలా ఉంటుందని అంటున్నారు. శ్రీలీల కూడా మంచి డ్యాన్సర్ కావడంతో ఇద్దరి స్టెప్పులతో థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని అంటున్నారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

'గేమ్ ఛేంజర్' నిరాశపరచడంతో 'పెద్ది'పై రామ్‌చరణ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. రంగస్థలం తరహాలో రా అండ్ రస్టిక్ లుక్‌లో అదరగొట్టేస్తున్నాడు. ఇటీవల వదిలిన గ్లింప్స్‌లో ఆయన లుక్, పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. చివర్లో చెర్రీ కొట్టే క్రికెట్ షాట్ అయితే నెక్స్ట్ లెవల్. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు శ్రీలీల నటించిన 'రాబిన్‌హుడ్' మూవీ ఇటీవలే విడుదలైన డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె రవితేజతో 'మాస్ జాతర'లో నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక బాలీవుడ్‌లోనూ వరుస ఆఫర్లు దక్కించుకుంటూ దూకుడు మీదుంది ఈ డాక్టరమ్మ.

# ఇంట్రెస్ట్ లేదు



తమిళ నటుడు అజిత్ కుమార్ తాజాగా రాజకీయాలపై స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావచ్చుని, నటీనటులపై ఎలాంటి ఆంక్షలు లేవని చెప్పారు. తన స్నేహితుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం సాహసోపేతమైన నిర్ణయమని పేర్కొన్నారు. అయితే, తనకు మాత్రం రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చే నటులకు తాను పూర్తిగా మద్దతు ఉంటానన్నారు. వ్యవస్థలో మార్పు తేవాలన్న నమ్మకం ఉన్నవారెవరికైనా విజయం లభించాలని ఆకాంక్షించారు అజిత్.

తమిళనాడులో రాజకీయాలకు, సినీ రంగానికి అవినాభావ సంబంధముంది. సినీ రంగం నుంచి వచ్చి ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత ముఖ్యమంత్రులై ఆ రాష్ట్రానికి దశాబ్దాల పాటు సేవలందించారు. సూపర్‌స్టార్ రజినీకాంత్ కూడా రాజకీయాల్లో వస్తానని ఫ్యాన్స్‌ని ఊరించి ఊరించి చివరికి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. తాజాగా నటుడు విజయ్ సొంత పార్టీ పెట్టుకుని 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలోనే స్టార్ అజిత్ పొలిటికల్ ఎంట్రీలపైనా చర్చ జరుగుతూ వస్తోంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆమె వారసురాలిగా అజిత్ అన్నాడీఎంకే పగ్గాలు చేపట్టనున్నాడంటూ అప్పట్లో వార్తలొచ్చినా అది జరగలేదు. ఓవైపు సినిమాలు, మరోవైపు కారు రేసులతో అజిత్ తీరిక లేకుండా గడుపుతున్నాడు. సినీ రంగంలోకి వచ్చి 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాజాగా మీడియాతో మాట్లాడిన అజిత్ రాజకీయాపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావొచ్చుని.. ఇందులో నటీనటులకు ఎలాంటి ఆంక్షలు లేవన్నా అజిత్ కుమార్. తన మిత్రుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం సాహసోపేతమైన నిర్ణయన్న అజిత్... తనకు మాత్రం రాజకీయాల్లోకి రావాలన్న ఆశ లేదన్నారు. రాజకీయాల్లోకి వెళ్లాలనుకునే నటులకు తాను మద్దతు ప్రకటిస్తానని అన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురాగలననే నమ్మకం ఉన్నవారు ఎవరైనా సరే విజయం సాధించాలని కోరుకుంటానన్నారు. పద్మభూషణ్ అవార్డు తీసుకోవడానికి రాష్ట్రపతి భవన్‌కి వెళ్లినప్పుడు అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి తాను ఆశ్చర్యపోయానని అన్నారు అజిత్. రాజకీయ నాయకులు ఎలాంటి జీవితం గడుపుతున్నారో అప్పుడే తనకు అర్థమైందన్నారు. 140 కోట్ల జనాభా కలిసిన మనదేశంలోని విభిన్న జాతులు, మతాలు, కులాలు, భాషలకు చెందిన వారిని ఏకతాటిపై నడిపించడం కేవలం రాజకీయ నేతలకే సాధ్యమని అభిప్రాయపడ్డారు.

# అందరూ చెడ్డవారు కాకపోవచ్చు..



'ఊటీ నుంచి కోయంబత్తూరు వెళ్లాలని ఈ రోజు త్వరగా లేచాను.. సాయంత్రం షూట్ ఉందని అలానే ఫ్లైట్ పట్టుకుని హైదరాబాద్‌కు వచ్చాను.. కానీ కొన్ని కారణాల వల్ల ఆ షూటింగ్ క్యాన్సిల్ అయింది.. షూటింగ్ ఎలాగూ క్యాన్సిల్ అయింది కదా అని ఇంటికి వెళ్లాను.. ఇంట్లో చేయాల్సిన పనులు, పెండింగ్ వర్క్ చూసి షాక్ అయ్యాను.. షూటింగ్ ఉన్నప్పుడు ఇలాంటివేమీ గుర్తుకు రావు.. అంతా సవ్యంగానే ఉందనిపిస్తుంది..

కానీ సడెన్‌గా ఇలా షూటింగ్‌లకు గ్యాప్ వస్తే.. బ్రేక్ దొరికితే మాత్రం చేయాల్సిన పనులన్నీ గుర్తుకు వస్తాయి.. ఇక మా చెల్లి బర్త్ డే అని సాయంత్రం ఫోన్ చేశా.. అలా మాట్లాడుకుంటూ టైం గడిచిపోయిందంతే.. అలా కాలం త్వరత్వరగా గడిచిపోతోందంటే నేను మంచి లైఫ్‌ను లీడ్ చేస్తున్నాను అని అర్థం.. ఆ తరువాత కొన్ని ట్వీట్లకు రిప్లై ఇచ్చాను.. వర్కౌట్లు చేయడానికి టైం దొరకలేదు అని కార్డియో మాత్రమే చేశాను..

డిన్నర్ చేశా.. మళ్లీ మమ్మీ, చెల్లితో మాట్లాడా.. ఆ తరువాత నిద్రపోయాను.. చిన్న పిల్లలకు, అమ్మాయిలకు నేను ఓ సలహా ఇస్తున్నాను.. మీరు ఎవరితో ఫ్రెండ్ షిప్ చేస్తున్నారో కాస్త చూసుకోండి.. ఎవ్వరూ చెడ్డవారు కాకపోవచ్చు కానీ.. ఆ వ్యక్తి నీకు అంత మంచి వారు కాకపోవచ్చు.. ఈ రోజు నీ ఫ్రెండ్ కావొచ్చు.. రేపు నీ ఫ్రెండ్ కాకపోవచ్చు.. ఎవరితో ఫ్రెండ్ షిప్ చేయాలనేది జాగ్రత్తగా ఎంచుకోండి.. మీ తల్లిదండ్రుల్ని గౌరవించండి.. ఈ ప్రపంచంలో మనల్ని ఎక్కువగా ప్రేమించేది వాళ్లే.. వారి మాటలను గౌరవించండి.. పాటించండి.. వారిని, వారి ప్రేమను లైట్ తీసుకోకండి.. వారిచ్చే సలహాలతో ముందుకు వెళ్లండి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రష్మిక ఫుల్ స్వింగులో దూసుకుపోతోంది. పుష్ప 2, యానిమల్, ఛావా అంటూ రష్మిక బాలీవుడ్‌లో దుమ్ములేపేసింది. ఇక ఇప్పుడు విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్‌లో రష్మిక హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్టు సమాచారం.

# తెరపైకి కోలీవుడ్ హీరో!



విరాట్ కోహ్లీ... ప్రపంచ క్రికెట్లో పరిచయం అక్కర్లేని పేరు. రన్ మెషీన్‌గా ప్రసిద్ధి చెందిన కోహ్లీ సృష్టించిన రికార్డులు, అన్నీ ఇన్నీ కావు. క్రికెట్ దేవుడిగా కీర్తనలు అందుకున్న సచిన్ టెండూల్కర్‌నే దాటేసి ఎవరికీ సాధ్యంకాని ఎన్నోఅద్భుతాలు చేశాడు. వన్డే క్రికెట్‌లో 50 సెంచరీలు సాధించిన ఏకైక క్రికెట్‌గా రికార్డులకెక్కాడు. టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్ ఏదైనా కోహ్లీ గ్రౌండ్ దిగాడంటే దబిడిదిబిడే. ప్రపంచంలోని మేటి బౌలర్లందరినీ చితక్కొడుతూ రికార్డుల మీద రికార్డు నెలకొల్పుతూ మళ్లీ ఇలాంటి క్రికెటర్ రాబోడు అంటూ విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతోన్న ఐపీఎల్‌లో కోహ్లీ రికార్డులకు కొదువలేదు. 18 ఏళ్లుగా ఒకే జట్టుకి ఆడుతున్న ఏకైక క్రికెటర్‌గానే కాదు.. అత్యధిక పరుగుల రికార్డు సైతం అతడిపైనే ఉంది. గతేడాది టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, వన్డే, టెస్టు ఫార్మాట్లతో కొనసాగుతున్నాడు.

ఇంతటి ప్రసిద్ధి చెందిన కోహ్లీ లాంటి క్రికెటర్ జీవితాన్ని బయోపిక్‌గా తీస్తే ఎంతోమందికి ఇన్‌స్పిరేషన్‌గా ఉంటుంది. గతంలో మహేంద్రసింగ్ సింగ్ ధోనీ బయోపిక్ మంచి విజయం సాధించగా.. ఇప్పుడు కోహ్లీ బయోపిక్ కూడా పట్టాలెక్కనుందని వార్తలొస్తున్నాయి. ఇందులో రామ్‌చరణ్ నటించనున్నాడంటూ కొంతకాలంగా ప్రచారం జరగ్గా.. ఇప్పుడు మరో హీరో పేరు తెరపైకి వచ్చింది. అతడే కోలీవుడ్ హీరో శింబు. దానికి ఓ కారణం కూడా కోహ్లీయే.

తాజాగా ఓ చాట్ షోలో పాల్గొన్న విరాట్ కోహ్లీని మీకు ఇష్టమైన సాంగ్ ఏమిటి అని యాంకర్ అడగ్గా... శింబు నటించిన 'పాతు తల' సినిమాలోని 'నీ సింగం ధాన్' అని చెప్పాడు. ఆ సాంగ్ అంటే తనకు చాలా ఇష్టమని దాన్ని రిపీట్ మోడ్‌లో వింటానని చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను ఆర్సీబీ తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌ని రీషేర్ చేసిన శింబు.. 'నువ్వు నిజంగానే సింహానివి' అంటూ కోహ్లీని ఉద్దేశించి కామెంట్ చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. దీంతో విరాట్ కోహ్లీ బయోపిక్‌లో నటించేది శింబు అంటూ నెటిజన్లు వైరల్ చ్నేన్నారు. శింబు నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా కమల్ హాసన్ ఇచ్చిన జాకెట్ వేసుకుని ఇన్‌స్టాలో ఫోటో షేర్ చేశాడు. ఆ లుక్ సరిగ్గా విరాట్‌లాగే ఉండటంతో.. కోహ్లీ బయోపిక్‌లో హీరో ఫిక్స్ అయిపోయాడంటూ నెటిజన్లు అంటున్నారు. మరి దీనిపై శింబు, విరాట్ ఎలా స్పందిస్తారో చూడాలి.

దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న కోహ్లీ బయోపిక్ అంటే దానికుండే క్రేజే వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే చాలామంది హీరోలు ఆ బయోపిక్‌లో నటించేందుకు తాపత్రయపడుతున్నారు. బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ తనకు కోహ్లీ పాత్రలో నటించాలనుందని గతంలో మనసులో మాట బయటపెట్టాడు. విరాట్ కోహ్లీ బయోపిక్‌లో రణ్‌బీర్ కపూర్ సరిగ్గా సరిపోతాడని దినేష్ కార్తీక్ కూడా అభిప్రాయపడ్డాడు. అక్కినేని అఖిల్ కూడా కోహ్లీ బయోపిక్‌లో నటించాలని ఉందని ఓ సందర్భంలో తన కోరికను బయటపెట్టాడు.

# రెండు రోజుల్లో ఎంత కొల్లగొట్టాడంటే?



నాని హిట్ 3 చిత్రానికి ఓ మోస్తరుగా మంచి రివ్యూలు వచ్చాయి. హిట్ 3 చిత్రానికి పర్వాలేదనే టాక్ రాగా.. రెట్రో సినిమాకు మాత్రం బిలో యావరేజ్, యావరేజ్ టాక్ వచ్చింది. ఇక రెట్రో లాంటి స్లో నెరేషన్ ఉన్న చిత్రాలు తెలుగులో ఆడటం చాలా అరుదున్న సంగతి తెలిసిందే. హిట్ 3 లాంటి మాస్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాలనే ఎక్కువగా చూస్తారు. అసలే కొన్ని రోజులుగా థియేటర్లలో జనాలు లేక, రాక టాలీవుడ్ వెలవెలబోయింది. ఇక ఈ హిట్ 3 సినిమాతో జనాలు మళ్లీ థియేటర్లలో సందడి చేస్తున్నారు.

నాని హిట్ 3 చిత్రానికి మంచి ఓపెనింగ్స్ వచ్చాయని, నెంబర్ వన్ ఇండియన్ మూవీ అని కూడా పోస్టర్లో వేసుకున్నారు. డే వన్ దాదాపు 43 కోట్ల రేంజ్‌లో వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇక సూర్య చిత్రానికి 45 కోట్ల రేంజ్‌లో గ్రాస్ వచ్చిందని ప్రకటించారు. రెట్రో చిత్రానికి ఎలాంటి బజ్ లేకపోయినా, టాక్ రాకపోయినా అంత ఎలా వస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. హిట్ 3 పోస్టర్‌ను చూసి రెట్రోకి కాస్త ఎక్కువ వేయాలని అలా వేసినట్టుంది అంటూ ట్రోలింగ్ చేస్తున్నారు. ఇంత వరకు అయితే రెట్రో రెండో వసూళ్లకు సంబంధించిన లెక్కల్ని అయితే బయట పెట్టలేదు.

హిట్ 2 చిత్రానికి రెండో రోజు కూడా మంచి వసూళ్లు వచ్చాయి. దాదాపు 20 కోట్ల వరకు రాబట్టింది. అలా రెండ్రోజుల్లో ఈ హిట్ 3 చిత్రం 62 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి ప్రకటించారు. చూస్తుంటే ఈ చిత్రం వీకెండ్ లోపే 90 నుంచి వంద కోట్లు కొల్లగొట్టేలా ఉంది. ఇక వచ్చే వారం కూడా పెద్ద చిత్రాలేవీ లేకపోవడంతో హిట్ 3కి మరింత కలిసి వచ్చే అవకాశం ఉంది. నాని మాత్రం ఇప్పుడు చెప్పి మరీ హిట్లు కొడుతున్నాడు. అటు నిర్మాతగా, ఇటు హీరోగా నాని దూసుకుపోతోన్నాడు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం అంటూ ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టాడు. ఇక నిర్మాతగా కోర్ట్ మూవీతో నాని మీద మరింత గౌరవం పెరిగిపోయింది. ఇప్పుడు హిట్ 3 చిత్రంలో అటు నిర్మాతగా, ఇటు హీరోగా మంచి విజయాన్ని అందుకుంటున్నాడు. ప్రస్తుతం హిట్ 3 కాస్తా బ్లాక్ బస్టర్ హిట్ రేంజ్‌లో దూసుకుపోయేట్టు కనిపిస్తోంది. లాంగ్ రన్‌లో హిట్ 3 ఏ రేంజ్ వరకు వెళ్తుందో చూడాలి. ఇక హిట్ నాలుగో పార్ట్ అప్డేట్ ఎప్పుడు ఉంటుందో చూడాలి.